
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 25 సెప్టెంబర్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని ద్రాక్షారామలో మంచినీటి ట్యాంకు నిర్మాణానికి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆదివారం శంకుస్థాపన చేశారు. జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించే 2లక్షల లీటర్ల సామర్థ్యంగల రక్షిత మంచినీటి ట్యాంకును రూ.1.60లక్షలతో నిర్మిస్తారని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు మెర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపిపి అంబటి భవాని, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, వెలంపాలెం ఎంపిటిసి సభ్యురాలు తుమ్మూరి సుబ్బలక్ష్మి, వైసిపి నాయకులుతదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మంత్రి వేణు

నిబంధనలు 'నీటి'పాలేనా..?

- విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లు
- అనుమతిలేనివే ఎక్కువ
- సాధారణ నీటినే.. మినరల్ వాటర్‌గా
- పట్టించుకోని అధికారులు

పెరుగుతున్న తాగునీటి అవసరాలకు అనుగుణంగా రోజురోజుకు పుట్టగొడుగుల్లా మినరల్ వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. నిబంధనలు పాటించకుండా వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు యథేచ్ఛగా స్వచ్ఛమైన నీటి పేరుతో దోపిడీ చేస్తున్నారు. ప్రజల అమాయకత్వాన్ని, అవసరాన్ని గుర్తించి అక్రమాలకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. సాధారణ నీటినే మినరల్ వాటర్‌గా పేర్కొంటూ ప్రజల వద్ద నుంచి పైసలను దండుకుంటున్నారు. జిల్లాలో మినరల్ వాటర్ ప్లాంట్ల వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా కొనసాగుతోంది. అయితే అమాయక ప్రజలు మాత్రం అనారోగ్యం బారిన పడుతున్నారు. లేని రోగాలను 'కొని' తెచ్చుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా వివిధ శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు, ఆందోళనకు గురిచేస్తోంది.

ప్రజాశక్తి-రాజోలు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని పల్లెల్లో, పట్టణాల్లో 1700 వరకు ప్రయివేటు తాగునీటి శుద్ధి ప్లాంట్లు నడుస్తున్నట్లు సమాచారం. వాటిలో కేవలం 27 ప్లాంట్‌లకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. మిగిలిన ప్లాంట్ లు అన్ని అనాధికారికంగా నడుపుతున్నవే. నీటిని శుద్ధి చేసే వాటర్ ప్లాంట్లలను పరిశీలించే అధికారులు పట్టించుకోకపోవడంతో నీటి వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతోంది. వీరి ధన దాహానికి ప్రజలు అనారోగ్యాలబ్బారిన పడే అవకాశముంది.

బ్రాండెడ్ కంపెనీల పేరులో కొద్ది మొత్తంగా పేరు మార్చి నకిలి కంపెనీలు ఎన్నో వెలుస్తున్నాయి. రకరకాల వాటర్ బాటిళ్లను తయారు చెస్తూ ప్రజలకు కుచ్చు టోపి పెడుతున్నారు. కల్తి వాటర్‌ను బాటిళ్లలో నింపి వ్యాపారులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. వారికి వంత పాడడడం అధికారుల అనవాయితీగా మారిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. వాటర్ ప్లాంట్లు లేని గ్రామాల్లోని వివిధ కిరాణ షాపులకు, కూల్‌డ్రింక్, బేకరి, హోటల్, బార్ షాపులు, పర్మిట్ రూంలు, పాన్ షాపులలో వాటర్ ప్యాకెట్లు దర్శనమిస్తున్నారు. ఇవి సరైనవా కావా గుర్తించడం చాలా కష్టంగా మారుతోంది. కొన్నిషాపుల్లో చిల్లర లేకపోతే వాటర్ ప్యాకేటట్లు అంటగడుతున్నారు. మరికొన్ని ప్లాంట్లలో నీరు ఎక్కువగా లేకపోవడంతో నీటి సరఫరా జరగడం కోసం బోరు నీటిని పంపుతున్నట్లు సమాచారం.



కాలంచెల్లిన టిన్నుల్లో నీటి సరఫరా



టిన్నుల్లో నీటిని నింపుతున్న దృశ్యం

మనిషికి నీరు అనేది నిత్యావసరం కావడంతో కల్తీ విషయం తెలియని వినియోగదారులు వాటర్ క్యాన్లు, ప్యాకెట్ల ద్వారా సరాఫర అవుతున్న మంచినీటిని కొనుగోలు చేసి తాగుతున్నారు. మరికొంత మంది వ్యాపారులు మానేరు నీటిని కొంత మంది వ్యక్తుల ద్వారా క్యాన్‌ల ద్వారా తెప్పించుకొని మినరల్ వాటర్‌గా చెప్పి కాసులు దండుకుంటున్నారు. షాపుల్లో లీటర్‌కు రూ.3నుంచి రూ.6 వరకు అమ్ముతున్నారు. వాటర్ ప్యాకెట్లను విక్రయించేటప్పుడు అవి శుద్ధమైన నీరు అని ఐఎస్ఐ ముద్ర, తయారైన తేది ఉంటుంది. కానీ అక్రమ వ్యాపారులు సరాఫర చేసే ప్యాకెట్లపై అవేమీ కనబడవు.

గ్రామీణ ప్రాంతాల్లో జరిగే శుభకార్యాలయాల్లో 20 లీటర్ల నీటిని క్యాన్ ఒక్కంటికి రూ.20వరకు వసూలు చేస్తున్నారు. ఆహార కల్తీ నిరోధక చట్టం 1954 ప్రకారం ఎవరైనా గాలి, నీరు, ఆహారాన్ని కల్తీ చేస్తే చట్టప్రకారం శిక్షార్హులు అనే నిబంధన ఉంది. కానీ నీటి వ్యాపారులు చట్టాన్ని ఉల్లంఘిస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమార్కులపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అక్రమ నీటి వ్యాపారం

వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఎస్ఐ) నిబంధనల ప్రకారం లైసెన్స్‌లు పొంది ఉండాలి. ఇలా బీఐఎస్ లైసెన్స్‌తో ఉన్న వాటర్‌ప్లాంట్లు పదుల సంఖ్యలో మాత్రమే ఉన్నాయి. అయితే నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటైన వాటర్ ప్లాంట్లు జిల్లాలో 1500కు పైగా ఉండి నీటిని విక్రయిస్తున్నాయి. బీఐఎస్ లైసెన్స్‌లు లేని వాటర్ ప్లాంట్లలో నీటిని సరైన విధంగా శుద్ధి చేసే విధానమే ఉండదు.

సంపాదనే ధ్యేయంగా

జిల్లాలో మారుమూల చిరు వ్యాపారాలు, హోటళ్లు ఎక్కువ కావడం మధ్య తరగతికి దిగువగా ఉన్న వర్గాలు సైతం మినరల్ వాటర్ క్యాన్లు కొనడంతో నీటి వ్యాపారం అధికమైంది. ఫలితంగా నిబంధనలు పక్కన పెట్టి యజమానులు సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు.

నియంత్రణ కరువు

బిఐఎస్ లైసెన్స్‌లు లేని వాటర్ ప్లాంట్లపై ఎలాంటి తనిఖీలు లేకపోవడంతో యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.నగర పాలక సంస్థ, ఫుడ్ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ, రెవెన్యూ శాఖలు వాటర్ ప్లాంట్లపై నియంత్రణ కలిగి ఉంటాయి. అయితే ఈ శాఖలు ఏవీ ప్లాంట్ల వైపు కన్నెత్తి చూడడం లేదు. ఆయా శాఖల్లోని కొందరు అధికారులు కాసులకు కక్కుర్తి పడడంతో ప్రజారోగ్యం నిర్లక్ష్యానికి గురవుతోంది.

బిఐఎస్ విధానాల ప్రకారం శుద్ధిపరిచిన నీటిని అందించాలి. కానీ ఈ నిబంధనలు ఏమి లేకుండా బీఐఎస్ లైసెన్స్‌లు లేని వాటర్ ప్లాంట్లు మినరల్ వాటర్ పేరిట ప్రజలను దోపిడి చేస్తున్నాయి.

'యుటిఎఫ్ స్వర్ణోత్సవాల జాతా' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం

యుటిఎఫ్ స్వర్ణోత్సవ జాతాను జయప్రదం చేయాని జిల్లా అధ్యక్షులు పెంకే వెంకటేవురావు పిలుపునిచ్చారు. ఆదివారం అమలాపరం యుటిఎఫ్ హోం నందు జిల్లా సమావేశంలో అధ్యక్షులు వెంకటేశ్వరావు అద్యక్షతన జరిగిన సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.వి.రాఘవులు మాట్లా డుతూ1974 ఆగష్టు 10న అమలాపురం లో నిర్ణయం జరిగిందని కాకినాడలో రిజిస్ట్రేషన్ జరిగిందని 49 సంవత్స రాలు పూర్తి చేసుకొని 50వ సంవత్సరంలో అడుగు పెట్టిందని, వచ్చే సంత్సరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 20వేల మందితో 4 రోజుల పాటు యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను వేడుకలు జరుగుతాయన్నారు. అందుకలన ఈ సంవత్సర కాలంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. అందులో భాగంగా ఈనెల 21న శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నుంచి జాత ప్రారంభమైందన్నారు. ఈ నెల26న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జాతా ప్రవేశిస్తుందన్నారు. రామచంద్రపురం, మండపేట, రావులపాలెం, కొత్తపేట, అమలాపురం, మమ్మిడివరం, రాజోలు కేంద్రాల్లో జాత నిర్వహిస్తారని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి యస్. జోతిబసు మాట్లాడుతూ అనేక రాయితీలు, సదుపాయాలు కల్పించగని ట్రిపుల్ బెనిఫిట్ స్కీమ్ సాధన, రిగ్రూపింగ్ స్కేల్ సాధన, అప్రంటీస్ విధానం రద్దు, కౌన్సిలింగ్ విధానం సాధించుకుంటే ప్రస్తుతం భిన్నంగా ఉంది. పాత పెన్షన్ సాధనకై పోరాటం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో పోరాటాల చేసేందుకు రాష్ట్ర సంఘం ప్లాన్ చేస్తున్నారని తెలియజేశారు. స్వర్ణోత్సవాలను జాతాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సురేష్ కుమార్, అసోసియేట్ కార్యదర్శి సురేంద్ర కుమార్ కార్యదర్శులు రమణ, దుర్గాప్రసాద్, పెన్నాడ శ్రీనివాస్, కేశవరావు, లత, బేతనీడి శ్రీనివాస్, మురిగేష్‌మురళి మోహన్, బాలాజీ, రాయుడు శ్రీనివాస్, సంక్షేమ సంఘం కార్యదర్శి నల్లి విశ్వనాథ్ మొదలగు వారు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాఘవులు

అంగన్‌వాడీల నిర్బంధంపై వామపక్షాల ఖండన

ప్రజాశక్తి-అమలాపురం

అంగన్‌వాడీల ఈనెల 25న తలపెట్టిన ధర్నాను విఫలంచేయడానికి ప్రభుత్వ, పోలీసులు అంగన్‌వాడీలను నిర్బంధాన్ని, అరెస్టుల చేయడాన్ని వామపక్ష పార్టీలు ఖండిస్తున్నాయనీ సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా జరిగే ధర్నాలో హింస జరుగుతుందనే తప్పుడు ప్రచారం పోలీసులు చేయడం గర్హనీయమన్నారు. ఎక్కడికక్కడ ఇళ్ళవద్దనే అరెస్టులు చేసి నిర్బంధించడం, వాహనాలను అడ్డుకోవడం, ధర్నాకు అనుమతినివ్వకపోవడం అప్రజాస్వామిమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి పూనుకోకుండా నిర్బంధం ప్రయోగించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసినవారిని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సెప్టెంబర్ 25న విజయవాడ ధర్నాకు అనుమతినివ్వాలనీ వారి న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని, అందుకు సంఘ నాయకులతో చర్చలు జరపాలని సిపిఐ సిపిఎం డిమాండ్ చేస్తున్నాయనీ అన్నారు.

అక్రమ అరెస్టను లుపుదలచేయాలి



నాయకురాలిని హౌస్‌అరెస్ట్ చేసిన దృశ్యం

కాట్రేనికోన అంగన్‌వాడీ వర్కర్ల అండ్ హెల్పర్స్ తమ సమస్యలు పరిష్కారం కొరతు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో విజయవాడ కార్యక్రమానికి అంగన్‌వాడీ కార్యకర్తలను వెళ్లకుండా అక్రమ హౌస్ అరెస్టులతో నిర్బంధించడం సిగ్గుచేటని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ విమ్మంచారు. ముమ్మిడివరం ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎస్.దుర్గా మహేశ్వరిని విజయవాడ ధర్నాకు వెళ్లకుండా కందికుప్పలో ఇంటి వద్ద అక్రమ హౌస్ అరెస్ట్ చేసి నిర్బంధించారు. అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాల్ని ప్రభుత్వం పోలీసులు చేత అణగదొక్కటం ప్రజల స్వేచ్ఛను హరించడమే అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని పేర్కొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ

ప్రజాశక్తి-అమలాపురం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో 175 స్థానాల్లో ఎంఎల్ఎ, 25 స్థానాల్లో పార్లమెంట్ అభ్యర్థులు పోటీలో ఉంటారని ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో రాష్ట్రాన్ని విభజించేటప్పుడు ప్రతిపాదించిన విభజన హామీలు ఒక్కటి కూడా బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి నెరవేర్చలేదన్నారు. విశాఖ ఉక్కు, పోలవరం ప్రాజెక్టు, రైల్వే జోన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో అభివద్ధి కుంటుపడిందని కక్ష సాధింపు చర్యలు తప్ప పరిపాలన గాలికి వదిలేసారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకర్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు యథావిధిగా స్పందన

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమం ఈనెల 25 వ తేదీ సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ స్పందన హాల్లో ఉదయం 10 గంటల నుంచి యథావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాస్థాయి సమస్యలను జిల్లా యంత్రాంగం, దష్టికి తీసుకొని వచ్చి తగు పరిష్కార మార్గాలు పొందా లని ఆ ప్రకటనలో అర్జీదారులకు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

'రాజారత్న'లో ముగిసిన సైన్స్ ఎగ్జిబిషన్

50 పైగా కొత్త ఇంజినీరింగ్ ఆవిష్కరణల ప్రదర్శన

ప్రజాశక్తి-రామచంద్రపురం

స్థానిక రాజారత్న కిట్స్ కళాశాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఆదివారంతో ముగిసింది. ముగింపు సభలో కళాశాల డైరెక్టర్ ఎం పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపుమేరకు మేడ్ ఇన్ ఇండియా మేక్. ఇన్ ఇండియా నినాదంతో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశామన్నారు. గమంత్ర అనే పేరుతో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషరన్‌లో 50 పైగా సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నూతన ఆవిష్కరణలు ప్రదర్శించారన్నారు. ఈ సందర్భంగా పరిశోధకులకు ప్రశంసాపత్రాలను జ్ఞాపికలను అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ బర్ల వెంకట్ మాట్లాడుతూ సైన్స్ పరిశోధనలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలకు ఎంపికైన వారికి కన్సోలేషన్ బహుమతులను ప్రకటించామన్నారు. వీటిని అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున హైదరాబాదులో ఏర్పాటు చేసే కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేస్తామన్నారు. డైరెక్టర్లు రామారావు, రవీందర్, శ్రీకాంత్, లు పరిశోధకులను అభినందించి, మరిన్ని నూతన ఆవిష్కరణలతో దేశానికి , ప్రజలకు ఉపయోగపడే విధంగా కషి చేయాలన్నారు. కాకినాడ జెన్‌టియు వైస్ ఛాన్స్‌లర్ నుంచి ప్రశంస పత్రాలను పరిశోధకులకు అందజేశారు. వీరితో పాటుగా కిట్స్ కళాశాల ఇంజినీరింగ్ విద్యార్థులు రూపొందించిన ఆధునిక సైన్స్ పరికరాలను ప్రదర్శించారు. వీరందరిని కళాశాల అధ్యాపకులు, డైరెక్టర్లు అభినందించారు.



పాల్గొన్న పరిశోధకులు, అధ్యాపకులు, డైరెక్టర్లు

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి-రాజోలు

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరంచుకుని ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన రాజోలు, మామిడికుదురు మండలాలకు చెందిన ఉపాధ్యాయులను రాజోలు రోటరీ క్లబ్ భవనంలో రోటరీ సభ్యులు ఆదివారం ఘనంగా సత్కరించారు. రోటరీ అధ్యక్ష,కార్యదర్శులు వై. కవీంద్ర, సి.హెచ్ లక్ష్మణ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజోలు మండల విద్యాశాఖ అధికారి నల్లి మనోహరం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డు అందుకున్న రాజోలు మండలానికి చెందిన ఎఎస్ఆర్‌కె.రాజు, మామిడికుదురు మండలానికి చెందిన కెవి.రాఘవ రావు, ఆర్.చెల్లాయమ్మ, అలాగే రాజోలు మండలం నుండి ఉత్తమ ప్రతిభా అవార్డు పొందిన వ్యాయామ ఉపాధ్యాయులు చొప్పల చంద్ర శేఖర్,పెచ్చెట్టి రామకష్ణలను రోటరీ సభ్యులు శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎంఇఒ మనోహరం మాట్లాడుతూ సమాజ సేవే ధ్యేయంగా పనిచేసే రోటరీ క్లబ్ విద్యాభివద్ధికి తన వంతు సహకారం అందిస్తోందన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ లు అందించడం,ప్రతీ ఏడాది ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఉపాధ్యాయులను సత్కరించడం వారి సేవలకు నిదర్శనం అన్నారు. అనంతరం పలువురు రోటరీ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ డిస్టిక్ గవర్నర్ నల్లి శివ శంకర్, సభ్యులు డాక్టర్ బసవ వరహాలు,దార్ల పెదబాబు, మహ్మద్ కిస్వర్, నామన షణ్ముఖ, ఐ. సూర్యనారాయణ మూర్తి,సోమ రాజు, బోళ్ళ శ్రీనివాస్, ఎస్‌టియు అధ్యక్షుడు రాపాక ప్రసాద్, కార్యదర్శి పివివి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు కె.అంజన్ బాబా, వై.రాంబాబు, జి.విశ్వనాథ గుప్తా, గటిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన దృశ్యం



మంత్రి విశ్వరూప్‌ను సత్కరిస్తున్న అశోక్

మంత్రి విశ్వరూప్‌ను కలిసిన అశోక్

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి లీగల్ సెల్ అధ్యక్షునిగా సిఎం జగన్ అమలాపురానికి చెందిన న్యాయవాది కుడిపూడి అశోక్‌ను నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్‌ను ఆయన స్వగృహం వద్ద మర్యాదకపూర్వకంగా అశోక్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబును నగరంలోని ఆయన స్వగృహం వద్ద అశోక్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట వైసిపి పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లి నాని, వైస్ చైర్మన్ రుద్రరాజు నానీ రాజు. చిట్టూరి పెదబాబు తదితరులు ఉన్నారు.

వర్షం నీటి నిల్వలతో దోమల బెడద

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలోని సిరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చిల్లి వారి పేట వద్ద వర్షపు నీరు నిలవడంతో దోమల బెడద అధికంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని పలుమార్లు పంచాయతీ అధికారులకు చెప్పిన దీనిపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికుల వపోతున్నారు. దోమల వల్ల పలు రకాల అంటు వ్యాధులు వ్యాపిస్తున్నాయని, దుర్గంధం వెదజల్లుతోందని స్థానికుల ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పంచాయతీ అధికారులు స్పందించి నిలవ ఉన్న మురికి నీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



చిల్లివారిపేట వద్ద నిల్వ ఉన్న వర్షం నీరు

టిడిపి శ్రేణుల నిరసన

ప్రజాశక్తి-మండపేట

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఆదివారం నాటికి 11 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మోకాళ్లపై కూర్చుని అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు దేవు శ్రీను మాట్లాడుతూ తమ నేత చంద్రబాబుపై అక్రమంగా ఎటువంటి ఆధారాలు లేని తప్పుడు కేసులు పెట్టారన్నారు.



మండపేటలో మోకాళ్లపై పార్టీ శ్రేణుల నిరసన



శంకుస్థాపన కార్యక్రమంలో సర్పంచ్ ఆశీర్వాదం

ఏడిద గ్రామాభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి మండపేట

మండలంలోని ఏడిద గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అన్నారు. ఆదివారం పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డును 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.10 లక్షలతో అభివద్ధి చేయనున్న సిసి రోడ్డు, డ్రైను నిర్మాణ పనులకు వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. సర్పంచ్ బూరిగ మాట్లాడుతూ ఏడిదను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. గ్రామంలో దేవుడు కాలనీలో రూ.63లక్షలతో సిసి రోడ్లు, ఏడిద నుంచి సావరం వరకు రూ.53లక్షలతో సిసి రోడ్డు, రూ.16 లక్షలతో డంపింగ్ యార్డు కాంపౌండ్వాలు నిర్మాణం, దాత రామ లింగారెడ్డి సహకారంతో రూ.27 లక్షలతో డ్రైన్ల అభివృద్ధి, రూ.19 లక్షలతో ఏడిద కొత్తూరులో జలజీవన మిషన్లో భాగంగా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు. రూ.15లక్షలతో క్రైస్తవ శ్మశాన వాటికి అభివద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, పంచా యతీ మెంబర్లు, వైసిపి నాయకులు కురుపూడి రాంబాబు, పలివెల సుధాకర్, వల్లూరి రామకృష్ణ, చిలుకూరి బుజ్జి, కార్యదర్శి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అది మనలాంటోళ్లకిరా..
కార్పొరేటోళ్లకి కాదు..!!

చెరువులను తలపిస్తున్న రహదారులు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల రహదారులపై గోతులు పడటంతో ప్రమాదకరంగా మారాయి. దీంతో రహదారులపై పడిన గోతుల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. ప్రయాణికులు ఈ రహదారులపై రాకపోకలు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

బురదమయంగా తాపేశ్వరం రోడ్డు

మండపేట మండపేట-తాపేశ్వరం రోడ్డు పనులు నత్తనడకన నడుస్తున్న నేపథ్యంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు సిసి రోడ్డు నిర్మించి రెండోవైపు వదిలేయడంతో గోతులు ఏర్పడ్డాయి. ఈ గోతులలో పడి తరచు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు జరుగుతున్న మండపేట నుంచి రాజమహేంద్రవరం వెళ్లవలసిన ఆర్‌టిసి బస్సులను ఈ రోడ్డు మార్గం గుండా వెళ్లనీకుండా మండపేట, ఏడిద, కడియం మీదుగా రాజమహేంద్రవరం బస్సులు వెళుతున్న నేపద్యంలో తాపేశ్వరం, ఇప్పనపాడు, చిన్న ద్వారపూడి తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయిస్తున్నామని ప్రయాణికులు అంటున్నారు. వర్షం విరివిగా కురుస్తున్న నేపథ్యంలో గోతుల్లో నీరు చేరి రోడ్డు అంతా బురద మయంగా మారడంతో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. పలువురు వాహనదారులు వర్షం కారణంగా జారిపడి ఆస్పత్రుల ఆసుపత్రుల పాలవుతున్నారు. అంతేకాకుండా స్థానిక మెహర్ బాబా ఆశ్రమం వద్ద రోడ్డు చెరువులను తలపిస్తుంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా రామచంద్రపురం-ద్రాక్షారామ రోడ్డు

రామచంద్రపురం రామచంద్ర పురం -ద్రాక్షారామ మెయిన్ రోడ్డు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని రూ.15 కోట్లతో రామచంద్రపురం నుంచి ఎర్ర పోతవరం వరకు ఆధునికీకరణ చేపడతారని మార్చిలో ప్రకటించిన నేటికీ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. రామచంద్రపురం నుంచి యానాం వరకు సుమారు 28 కిలోమీటర్ల పొడవున్న ఈ మెయిన్ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది.



ప్రమాదకరంగా మెయిన్ రోడ్డు



చెరువులను తలపిస్తున్న తాపేశ్వరం రోడ్డు

గత నెలలో తూతూ మంత్రంగా గోతులు పూడ్చిన ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మళ్లీ రోడ్డు యథాస్థితికి చేరుకుంది ద్రాక్షారామ పివిఆర్ హైస్కూల్ వద్ద , తాళ్ల పొలం వద్ద మెయిన్ రోడ్డు వర్షం వస్తే రోడ్డు చెరువును తలపిస్తోంది. వర్షం వస్తే గోతులు ఎక్కడున్నాయి తెలియక పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

ఇక రాత్రి సమయంలో ఈ రోడ్లపై ప్రయాణం ప్రమాదకరంగామారిందని వాహనచోదకులు చెబుతున్నారు. ఈ రోడ్డు పై జరిగిన ప్రమాదాల్లో పలువురు క్షతగాత్రులయ్యారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ రోడ్డున వెంటనే ఆధునికీకరించి ప్రమాదాలు నివారించాలని ప్రయాణికులు ప్రజాప్రతినిధులు, రహదారి భవనాల శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేరాలు ఘోరాలు

అదృశ్యమైన బాలిక మరణం

ప్రజాశక్తి - పెద్దాపురం



పవీణ కుమారి (ఫైల్ ఫొటో)

ఐదు రోజుల క్రితం అదృశ్యమైన బాలిక ఆదివారం సాయంత్రం కట్టమూరు గ్రామ శివారులో శవమై కనిపించింది. స్థానిక ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన జ్యోతి అనే మహిళ 5వ తరగతి చదువుతున్న తన కుమార్తె ప్రవీణ కుమారి(10) కనిపించడం లేదని 5 రోజుల క్రితం పెద్దాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఆదివారం సాయంత్రం పెద్దాపురం మండలం కట్టమూరు శివారులో కుళ్లిపోయిన స్థితిలో బాలిక మృతదేహం కనిపించింది. ఆమె ఒంటిపై ఉన్న దుస్తులను బట్టి ప్రవీణ కుమారిగా గుర్తించారు. వెంటనే సిఐ షేక్ అబ్దుల్ నబీ, ఎస్ఐ బి సురేష్‌లు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి విచారణ ప్రారంభించారు. సమీప బంధువే ఈ హత్యకు పాల్పడి ఉండవచ్చని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామని పోలీసులు వెల్లడించారు. .

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి -ఏలేశ్వరం

ఎవరికి ఎటువంటి అనుమానం రాకుండా చేపల తొట్టిలో 25 లీటర్ల నాటు సారాను మోటార్ సైకిల్ పై తరలిస్తున్న వ్యక్తిని ఏలేశ్వరం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఎస్ఐ జి సతీష్ మీడియాకు వెల్లడించారు. వాహనాల తనిఖీల్లో భాగంగా ఏలేశ్వరం శివారు ఆర్ అండ్ బి రహదారిపై ఆదివారం తనిఖీలు చేస్తుండగా అడ్డతీగల మండలం కోనలోవ గ్రామం నుంచి చేపల తొట్టిలో రహస్యంగా సారా తీసుకొస్తున్న సొంటెపు శ్రీనును అదుపులోకి తీసుకున్నామన్నారు. అతని వద్ద నుంచి 25 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందుతుడిని సోమవారం ప్రత్తిపాడు కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ఉండూరు గ్రామంలో కోడిపందేలు నిర్వహిస్తున్న సమాచారంతో ఆదివారం సాయంత్రం ద్రాక్షారామ పోలీసులు దాడి చేసి అయిదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రెండు కోడి పుంజులు, నాలుగు మోటారు సైకిల్లు, రూ.1000 నగదును స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి ద్రాక్షరామ ఎస్ఐ.బి వినోద్ దర్యాప్తు చేస్తున్నారు.



నిమజ్జన ప్రదేశాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్‌పి

వినాయక నిమజ్జనంలో జాగ్రత్తలు తీసుకోవాలి: ఎస్‌పి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఉప్పాడ సముద్ర తీరంలో గణేష్ నిమజ్జనం చేసే కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్ సూచించారు. ఉప్పాడ సముద్ర తీర ప్రాంతంలో వినాయక నిమజ్జనం చేసే ప్రాంతాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలో కాకినాడ, పెద్దాపురం పోలీస్ డివిజన్లో ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన వినాయక చవితి వేడుకలు, ఏడవ రోజు జరుగుతున్న శోభ యాత్రలు, వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సముద్ర తీర ప్రాంతంలో వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో కాకినాడ రూరల్, పిఠాపురం సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు పెన్నుల పంపిణీ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక తరవాణిపేటలోని వరసిద్ధి వినాయకస్వామి మందిరములో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సరస్వతీ పూజా కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. పూజలో పాల్గొన్న చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, 4వ వార్డు కౌన్సిలర్ గుండు రామ తులసి, వాదా ప్రసాదరావు, వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గుండు వీర తాతరాజు, సిరంగు ఈశ్వరరావు, గ్రంధి బుల్లిబాబు, జాయన సాయి సత్యనారాయణ, కోడూరి శ్రీనివాస్, ఆరేటి మహేష్, నాగవరపు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి దుర్గంధం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణంలో ఆదివారం కురిసిన వర్షానికి అనేక రహదారుల్లో పేరుకుపోయిన మురుగు వర్షపు నీటితో మిళితమై రహదారులను దుర్గంధంగా మార్చి వేశాయి. అనేక ప్రాంతాల్లో డ్రైన్లలో పూడిక తీయకపోవడంతో వర్షపు నీరు డ్రైనేజీలో కలిసి రోడ్లపై ప్రవహిస్తోంది. స్థానిక వెంకటేశ్వర స్వామి గుడి సెంటర్ నుంచి ప్లీడర్ల వీధి, పాల అప్పారావు సెంటర్ నుంచి మహారాణి సత్రం వీధి ఆదివారం కురిసిన వర్షపు నీటిలో మురుగు మిలితమై దుర్గంధంగా మారిపోయాయి. ఈ రహదారిలో వెళ్లాలంటే ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారానికి శాశ్వత పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యాన పరిశ్రమకు ప్రోత్సాహకాలు

జిల్లా ఉద్యాన శాఖ అధికారి బివి.రమణ





ప్రజాశక్తి-అమలాపురం

తమ శాఖ ద్వారా ప్రభుత్వం ఉద్యాన పరిశ్రమలకు పలు ప్రోత్సాహకాలను అందిస్తున్నామని జిల్లా ఉద్యాన అధికారి బి.వి రమణ తెలిపారు. అందిస్తున్న రాయితీలను రైతులు బాగా ఉపయోగించుకోవడంతో పాటు అధిక ఆదాయం ఆర్జించే పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. ఉప ఉత్పత్తులు తయారు చేసుకొని గిట్టుబాటు ధర పొందాలన్నారు. ఆయన 'ప్రజాశక్తి' ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వివరాలను వెల్లడించారు.

జిల్లాలో ఏయే ఉద్యాన పంటలు,ఎంత విస్తీర్ణంలో సాగవుతున్నాయి.

ఎక్కువగా కొబ్బరి, అరటి, ఆయిల్ పామ్, మామిడి, కాయగూరలు, పూలు, పసుపు, బొప్పాయి తదితర పంటలు సాగవుతున్నాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1,23,000 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. ఇందులో సుమారు 96 వేల ఎకరాల్లో కొబ్బరి, 9 వేల ఐదు వందల ఎకరాల్లో అరటి, సుమారు 4 వేల ఐదు వందల ఎకరాల్లో కాయగూరలు, మిగిలిన విస్తీర్ణంలో ఆయిల్ పామ్, కోకో, బొప్పాయి, కంద, పసుపు, వక్కా, తమలపాకు తదితర పంటలు సాగవుతున్నాయి.

శీతల గిడ్డంగుల నిర్మాణానికి రాయితీలు ఇస్తున్నారా.

రైతులకు,రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 30 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల శీతల గిడ్డంగుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.15 లక్షల యూనిట్ విలువలో రూ.11.25 లక్షలు వరకూ రాయితీ ఇస్తుంది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం జరుగుతుంది. ఈ యూనిట్లను నెలకొల్పుకునే రైతులు ఉద్యాన శాఖను సంప్రదించాలి.

ఆహార పదార్థాల శుద్ధీకరణ యూనిట్లకు ఎటువంటి రాయితీలు ఇస్తున్నారు.

జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ కార్యక్రమంలో భాగంగా అన్ని రకాల రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ఆహార పదార్థాల శుద్ధికరణ యూనిట్ల కోసం రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. రూ.30 లక్షల యూనిట్ విలువకు ప్రభుత్వం గరిష్టంగా 35 శాతం రాయితీలను ఇస్తుంది. అలాగే యూనిట్ విలువలో 90 శాతం బ్యాంకు రుణాలు కూడా ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నాం.

సమీకత ఉద్యాన పంటల అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

సమీకత ఉద్యాన పంటల అభివద్ధి పథకంలో భాగంగా మినిమల్ ప్రాసెసింగ్ యూనిట్ లను ప్రభుత్వం అందజేస్తుంది. రూ.25 లక్షలు యూనిట్ విలువ ఉంటుంది. కొబ్బరి విలువ అధారిత పరిశ్రమలు, కొబ్బరి పీచు పరిశ్రమలు ఈ పథకంలో భాగంగా నెలకొల్పుకునే అవకాశం ఉంది.ఇందులో భాగంగా ప్రభుత్వం 40 శాతం రాయితీ ఇస్తుంది. జిల్లాలో 5 యూనిట్ల మంజూరుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాం. ఎస్సీ లబ్ధిదారులు కూడా అవకాశం ఉంది.

ఆధునిక సాగు పద్ధతులను ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారు.

ఆధునిక సాగు పద్ధతుల్లో భాగంగా ఉద్యాన శాఖ షెడ్ నెట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. 35 శాతం సబ్సిడీతో పూలు, కూరగాయలు వంటివి సాగు చేసుకోవచ్చు.

ఇ-పంట నమోదు తప్పనిసరి అంటున్నారు నిజమేనా.

రైతుల పంటలకు ఇన్ ఫుట్ సబ్సిడీ రావాలన్నా, ఇన్సూరెన్స్ పొందాలన్నా, బ్యాంకుల నుంచి రుణాలు కావాలన్నా ఇలా ప్రభుత్వం నుంచి ఎటువంటి లబ్ధి పొందాలన్నా ఇ-పంట నమోదు తప్పనిసరి.

కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

కొబ్బరి ఆధారిత కుటీర పరిశ్రమల నెలకొల్పుకునేందుకు ప్రభుత్వం విరివిగా రాయితీలు ఇస్తోంది. కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీల ద్వారా వ్యక్తులు, రైతులు, సంఘాలకు 35-50 శాతం రాయితీపై యూనిట్ లను పెట్టుకునే అవకాశం ఉంది.

అంతర పంటల వల్ల ఉపయోగం ఏమిటి.

రైతులు అదనపు ఆదాయం పొందుటకు కొబ్బరి, ఆయిల్ ఫాం తదితర పంటలలో కురగాయలు, అల్లం, పసుపు, కంద, కోకో వంటి పంటలను వేసుకోవచ్చు. వీటిని ఉద్యానశాఖ తరుపున రాయితీలో అందిస్తున్నాం.

యానాం వార్తలు

ఇడబ్ల్యూఎస్‌పై ప్రజా చర్చా వేదిక

ప్రజాశక్తి - యానాం

విద్య, ఉద్యోగ అవకాశాల్లో 10 శాతం ఎకనామికల్లీ వీకర్ సెక్షన్స్ (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్స్‌పై ఆదివారం సాయంత్రం ప్రజా చర్చావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు అద్వర్యంలో జరిగిన ఈ చర్చావేదిక యర్రా గార్డెన్లో పార్వతీశ్వరమ్మ మినీ కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా మల్లాడి మాట్లాడుతూ 2019లో కేంద్ర ప్రభుత్వం, ఉన్నతమైన న్యాయస్థానం ఇచ్చిన జిఒ ఎకనామికల్లి వికర్ సెక్షన్ (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్స్‌పై తన దృష్టికి తీసుకొచ్చిన పలు ఫిర్యాదుల మేరకు ఈ చర్చ వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ ప్రతిఫలాలు అందకుండా ధనికులకు అందుతున్నాయని, రిజర్వేషన్లు పక్కదారి పడుతున్నాయని ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా బిసి సంఘాల నాయకుడు గుత్తుల గోవింద జయ రామారావు, మంచాల సత్య సాయికుమార్, పెండెం సూర్య ప్రకాష్, గిడ్ల చందర్రావు, దవులూరి పతి, హనుమంతరావు, లంక బంగారం, రమేష్ తదితరులు మాట్లాడారు. ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్స్‌లోని స్థానిక, స్థానికేతర అనే పదం వల్ల ఈ కులాలకు స్థానిక రిజర్వేషన్లు అందడం లేదన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు జరుగుతున్న విధానంలో జరుగుతున్న అవకతవకలపై ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం రానున్న రోజుల్లో అందరికీ రిజర్వేషన్ ఫలితాలు అందే విధంగా చర్యలు చేపట్టే విధంగా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకర కార్తీక్, మల్లాడి శామ్యూల్, చీకట్ల సత్యనారాయణ, డేవిడ్, కాపగంటి సూర్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

108 కేజీల లడ్డూ బహూకరణ

ప్రజాశక్తి - యానాం

కనకాలపేట రామాలయం సెంటర్లో ఏర్పాటుచేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి స్థానిక నాయకులు మచ్చా శ్రీను 108 కేజీలు లడ్డూ ప్రసాదాన్ని సమర్పించారు. ముందుగా స్వామివారి లడ్డూను మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులు కోణంబట్ల శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో పూజలు చేసి స్వామివారికి సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు మచ్చా శ్రీనును ఘనంగా సత్కరించారు. శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు కవల బాబులు, కోన సూరిబాబు, కోన కొండబాబు, జక్కపు బ్రహ్మయ్య, కోన నాగేష్, గొర్రెల రాజేష్, కోన సత్తియ్య, కోన దేవ, కమిటి ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

28న మిలాద్ ఉన్ నబీ సెలవు

ప్రజాశక్తి - యానాం

మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్-ఉన్-నబీ పబ్లిక్ హాలీడే సందర్భ:గా ఈ నెల 28న సెలవు ప్రకటించినట్లు పుదుచ్చేరి శాఖ కార్యదర్శి ఎంవి హీరాన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యానాంలో పుదుచ్చేరి ప్రభుత్వ అండర్ టేకింగ్స్, బోర్డులు, అన్ని బ్యాంకులు, కోపరేటివ్ బ్యాంకులకు సెలవును ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.

'ఆలమూరోళ్ల కథల' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-ఆలమూరు



ఆవిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

పెద్దపల్లకు చెందిన యువ రచయిత గొడవర్తి శ్రీనివాస్ రచించిన "ఆలమూరోళ్ల కథలు" పుస్తక ఆవిష్కరణ హైదరాబాదులో ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ జరిగింది. పుస్తక ఆవిష్కరణ పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్, సినీ దర్శకులు రేలంగి నరసింహారావు సమక్షంలో జరిగింది. తెలుగు సాహిత్యంలో ఆలమూరు రచయితల పాత్ర అద్వితీయమని ఇనాక్ వ్యాఖ్యానించారు. కథా సాహిత్యంలో ఆలమూరు రచయితల పాత్ర ఎంత ఉన్నతమైనదో ఈ పుస్తకం ద్వారా తెలుస్తుందనిదర్శకులు రేలంగి నరసింహారావు వ్యాఖ్యానించారు. ఆది కార్యక్రమానికి దూరదర్శన్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ గా పనిచేసి రిటైర్ అయిన డాక్టర్ సత్యవోలు సుందర సాయి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. సినీ నటుడు జెన్నీ, యువ కథా రచయిత కుప్పిలి సుదర్శన్, సాహితీ విమర్శకుడు కె.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు

దళిత నేత దుర్గారావు మరణం తీరని లోటు


ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి పెద్ద పేటకు చెందిన కార్మిక మరియు దళిత సంఘాల నాయకులు బడుగు దుర్గారావు మరణం తీరని లోటని మండల వైస్ ఎంపిపి బయ్యా చినబాబు పేర్కొన్నారు. దుర్గారావు చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. జిఎంసి బాలయోగి చారిటబుల్ సొసైటి వ్యవస్థాపకులు గంగుమళ్ల శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు గిడ్ల వెంకటేశ్వరరావు, సరెళ్ల సత్యనారాయణ, వైసిపి నాయకులు బొంతు రాజేంద్రప్రసాద్, మాజీ సైనికులు వడ్డి శ్రీనివాసరావు, నామాడి ఏడుకొండలు, కోరపు శ్రీనివాసరావు, బుడితి శ్రీనివాసు తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.

ములగపూడిలో పర్యటించిన డిఎం అండ్ హెచ్ఓ

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ములగపూడి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె.నరసింహ నాయక్ ఆదివారం పర్యటించారు ప్రైవేట్ భవనంలో నిర్వహిస్తున్న పిహెచ్‌సిని పరిశీలించారు అనంతరం నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఆసుపత్రి భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. శృంగవరంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ భరత్ రామ్ తదితరులు

లాభాల బాటలో ఆర్యాపురం బ్యాంకు: ఎంపి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

'ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు' లాభాల బాటలో పయనించడంసంతోషకరమని ఎంపి మార్గాని భరత్ రామ్ అన్నారు. ఆదివారం బ్యాంకు 104వ మహాజన సభ నగరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కళా శాల ప్రాంగణంలో బ్యాంక్ ఛైర్‌పర్సన్ గిరజాల రామకష్ణ తులసి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ కో-ఆపరేటివ్ బ్యాంకుకు లక్ష మంది సభ్యత్వం ఉండటం అంటే..105 సంవత్సరాల చరిత్ర గల బ్యాంకు సేవలపై ఖాతాదారుల విశ్వాసం, అభిమానం స్పష్టమవుతోందన్నారు. బహుశా దేశంలోనే ఇంత పెద్ద సభ్యత్వం గల కో-ఆపరేటివ్ బ్యాంకు ఉండకపోవచ్చునని అన్నారు. రూ.వందల కోట్ల టర్నోవర్‌తో ఖాతాదారులకు సంతృప్తికరమైన సేవలు అందిస్తున్న ఈ బ్యాంకు త్వర లోనే ఏ గ్రేడ్ స్థాయికి చేరగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కొత్త డిపాజిట్ల సేకరణ, ఖాతాదారుల సంఖ్యను పెంచడం, అవసరమైన వారికి నిబంధనలు మేరకు రుణాలు ఇచ్చి అవి ఖచ్చితంగా వసూలు చేస్తూ మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన అవ సరం పాలకవర్గంపై ఉందన్నారు. ఏ ఆశయంతో అయితే ఈ బ్యాంకును దివం గత సరిపెల్ల విశ్వేశ్వర ప్రసాద్ స్థాపించారో ఆయన ఆశయ సాధన దిశగా పాలకవర్గం, అధికారులు కృషి చేయాలన్నారు. మహాజన సభకు విచ్చేసిన సభ్యులకు బ్యాంకు సమకూర్చిన గిఫ్టలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో బ్యాంకు సిఇఒ కొండేటి స్వరాజ్య లక్ష్మి, వైసిపి అర్బన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

వైసిపికి బాబ్జీరావు రాజీనామా

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గంలో వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్న దివిలి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి నరాలశెట్టి బాబ్జి రావు ఆదివారం వైసిపి పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను జిల్లా పార్టీ అధ్యక్షుడు కురసాల కన్నబాబుకు, పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లు మిథున్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్‌కు పంపుతున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలంగా పార్టీలో తనకు తగిన గుర్తింపు ఇవ్వకపోవడంతో అసంతృప్తికి లోనై రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎస్‌కెఆర్ విద్యార్థి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎస్‌కెవిటి ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థిని రెబాఅనిలా బాక్సింగ్ పోటీలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యిందని కళాశాల పిడి వై.సుధారాణి తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాఘవకుమారి విద్యార్థినిని అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనపర్చి నేషనల్ స్థాయికి వెళ్లి కళాశాలకు, తల్లీదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ కెఎస్ రత్నకుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో చక్కటి ప్రతిమను కనపర్చిన విద్యార్థినిని ఆర్‌జెడి డాక్టర్ సిహెచ్ కష్ణ అభినందించారు.



ఎఎంసి ఛైర్మన్ కుడిపూడిని సత్కరిస్తున్న శెట్టిబలిజ సంఘం నాయకులు

శివన్నారాయణకు ఘన సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ముమ్మిడివరం ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణను ముమ్మిడివరం శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో శివన్నారాయణ చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. అనేక సామాజిక వర్గాలకు శివన్నారాయణ విశేష సేవలు అందించి నేడు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియోజకవర్గంలో ఉన్నత పదవిని అధిష్టించారని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కుడిపూడి శంకరరావు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రెడ్డి హేమ సుందరి శివన్నారాయణ, సానబోయిన మల్లికార్జునరావు, సంఘం అధ్యక్షులు దొమ్మేటి రమణకుమార్, పంపన రామకష్ణ, మట్టపర్తి లోవరాజు, రెడ్డి సతీష్, పిల్లి వీరనాగు, కడలి శ్రీనివాస్, కుటుంబరావు, బొంతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రమేష్‌బాబుకు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రాష్ట్ర కుర్ని కరికాల భక్త కార్పోరేషన్ డైరెక్టర్ కరేళ్ల రమేష్ బాబు ఇటీవల గొంతు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం రమేష్‌బాబును రంగాపురం ఆయన గహంలో రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. తుని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీను, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు కుడుపూడి భరత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

25న సామర్లకోటలో జిల్లాస్థాయి స్పందన

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఈనెల 25వ తేదీ సోమవారం సామర్లకోటలో జిల్లాస్థాయి స్పందన (గ్రీవెన్స్) కార్యక్రమం జరుగుతుందని మండల తహశీల్దార్ ఎస్ లక్ష్మీ నరస కుమారి, మున్సిపల్ కమిషనర్ జె రామారావులు తెలిపారు. ఈ మేరకు వారు ఆదివారం ఓ ప్రకటనను విడుదల చేశారు. సామర్లకోట పరిసర ప్రాంతాల నుంచి ప్రజా సమస్యలపై ఫిర్యాదులు అధిక సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో సామర్లకోటలో మరోవారం స్పందన కార్యక్రమం నిర్వహించేందుకు కలెక్టర్ కృతిక శుక్లా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ స్పందన కార్యక్రమాన్ని గాంధీబొమ్మ సెంటర్‌లోని యార్లగడ్డ వెంకట సుబ్బారావు రైతు భవన్లో ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని, కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.